క్లుప్తంగా

తాళం వేసిన ఇంట్లో చోరీ

కొండమల్లేపల్లి: కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొల్‌ముంతలపహాడ్ గ్రామంలో సోమవారం మధ్యాహ్నం తాళం వేసిన ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. బాధితుడు బొడ్డుపల్లి అంజి తెలిపిన ప్రకారం వివరాల ప్రకారం... సోమవారం ఉదయం బొడ్డుపల్లి అంజి దేవరకొండలో తాను పనిచేసే మెకానిక్ షాపు వద్దకు వెళ్లాడు. అతడి భార్య కోటేశ్వరి ఇంటికి తాళం వేసి పొలం పనులకు వెళ్లింది. కోటేశ్వరి మధ్యాహ్నం ఇంటికి వచ్చి చూసేసరికి తాళం పగులగొట్టి ఉండడంతో లోపలికి వెళ్లి చూడగా.. బీరువాలో దాచిన నాలుగు తులాల బంగారం, రూ.40వేల నగదు కనిపించలేదు. దీంతో భర్తకు సమాచారం ఇచ్చింది. కొండమల్లేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు పేర్కొన్నాడు.

ప్రజావాణిలో నాలుగు ఫిర్యాదులు

మిర్యాలగూడ : స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో నాలుగు ఫిర్యాదులు వచ్చినట్లు కార్యాలయ పరిపాలన అధికారి శ్రీనివాస్‌శర్మ తెలిపారు. ఎన్నికల కోడ్ అనంతరం నిర్వహించిన రెండో ప్రజావాణి కార్యక్రమంలో తక్కువ ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. వచ్చిన ఫిర్యాదులను ఆయా శాఖలకు పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిబాబు, ఎంపీడీఓ శేషగిరిశర్మ, సీడీపీఓలు మమత, చంద్రకళ, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

గుర్రంపోడులో ధ్యానోత్సవం

గుర్రంపోడు : మండలకేంద్రంలోని నవోదయ ఉన్నత పాఠశాల ఆవరణలో మూడు రోజుల పాటు ధ్యానోత్సవం నిర్వహించనున్నట్లు శిక్షణ నిపుణులు జనార్దన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీరామచంద్ర మిషన్, హార్ట్‌ఫుల్ నెస్ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 20, 21, 22 తేదీల్లో సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆరు గంటల వరకు నిర్వహించనున్న కార్యక్రమంలో ఆసక్తి గల వారందరికీ మెడిటేషన్ పై శిక్షణ అందించనున్నట్లు తెలిపారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

అడవిదేవులపల్లి : మండలంలోని కొత్త నందికొండ సబ్ స్టేషన్ పరిధిలో ఈ నెల 18న 33/11కేవీ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ శ్రీనునాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ మరమ్మతుల కారణంగా కొత్త నందికొండ, బాల్నేపల్లి, మొల్కచర్ల, చిట్యాల, బంగారుకుంటతండా, చింతచెట్టుతండా గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో ఉదయం 7గంటల నుంచి 12గంటల వరకు అంతరాయం ఉంటున్నందున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

నివేదిక త్వరగా అందజేయాలి

డిండి : రెవెన్యూ పరిధిలోని ధరణికి సంబంధించిన పెండింగ్ ఫైల్స్‌ను పరిశీలించి సరైన నివేదికను తయారు చేసి జిల్లా ఉన్నతాధికారులకు త్వరగా అందజేయాలని ఆర్డీఓ రమణారెడ్డి సంబంధితాధికారులను ఆదేశించారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలంలోని అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ధరణీ, కల్యాణలక్ష్మి పెండింగ్ ఫైల్స్‌ను ఆయన పరిశీలించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ ఆంజనేయులు, డిప్యూటీ తహసీల్దార్ రాగ్యా నాయక్ పాల్గొన్నారు.

ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ అవార్డుకు నరేశ్ ఎంపిక

హాలియా : పట్టణానికి చెందిన గొట్టిముక్కల నరేశ్ ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ సర్టిఫైడ్ ట్రైనర్ అవార్డును దక్కింది. ఈనెల 16న నల్లగొండ పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇంపాక్ట్ ఇంటర్నేషల్ క్లబ్ వ్యవస్థాపకులు గంపా నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ప్రముఖ రచయిత బెల్లి యాదయ్య, ఇంపాక్ట్ ఇంటర్నేషల్ వైస్ ప్రెసిడెంట్ నూనె సుదర్శన్, రీజనల్ సెక్రటరీ కోట్ల సాయి కిరణ్‌లు, గొట్టిముక్కల నరేష్‌కు అవార్డు అందజేశారు. నెల రోజులు శిక్షణలో మోటివేషనల్ స్పీకర్‌గా ఎలా మాట్లాడాలి? ఎలా ఉండాలి అనే విషయంలో మెలకువలు, నైపుణ్యతపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణలో భాగంగా నరేశ్‌కు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ సర్టిఫైడ్ ట్రైనర్ అవార్డు దక్కింది.

రెండు గడ్డివాములు దగ్ధం

దేవరకొండ : ప్రమాదవశాత్తు రెండు గడ్డివాములు దగ్ధమైన ఘటన దేవరకొండ మండలం మర్రిచెట్టుతండాలో సోమవారం చోటు చేసుకుంది. మర్రిచెట్టుతండాకు చెందిన రైతులు బాణావత్ పాండు, నేనావత్ శక్రు పశువుల మేత కోసం గడ్డివాములు ఏర్పాటు చేసుకున్నారు. సోమవారం మధ్యాహ్నం గడ్డివాములకు నిప్పంటుకొని దగ్ధమయ్యాయి. ఇది గమనించిన మాజీ సర్పంచ్ నేనావత్ శ్రీనునాయక్ వెంటనే అగ్నిమాపక సిబ్బందికి, దేవరకొండ ఎంపీడీఓ డానియల్‌కు సమాచారం అందించాడు. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఎంపీడీఓ రైతుల వివరాలు సేకరించి నష్టపరిహారానికి సంబంధించి జిల్లా అధికారులకు నివేదిస్తానని తెలిపారు. గడ్డివాములు దగ్ధం కావడంతో సుమారు రూ.లక్ష నష్టపోయామని బాధిత రైతులు వాపోయారు.

ఉపాధ్యాయులే మార్గదర్శకులు

- మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు


మిర్యాలగూడ అర్బన్ : మాట్లాడుతున్న డీఎస్పీ కె. రాజశేఖర్ రాజు


పెద్దవూర : జెడ్పీహెచ్ఎస్‌లో లింగారెడ్డిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

మిర్యాలగూడ అర్బన్ : విద్యార్థులు ఉన్నత చదువులు చదివేందుకు ఉపాధ్యాయులు వారిని ప్రోత్సహించడంతో పాటు మార్గదర్శకంగా నిలవాలని మిర్యాలగూడ డీఎస్పీ కె. రాజశేఖర రాజు అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వం ఉన్నత పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన పదోతరగతి విద్యార్థులు నిర్వహించిన వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, ఎంఈఓ బాలునాయక్, హెచ్‌ఎం ధర్మానాయక్, పాఠశాల చైర్మన్ భవాని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : మండలంలోని ఉట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఆర్.మంగ్యానాయక్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కె.కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.

వేములపల్లి : మండలంలోని సల్కునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సోమవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు ముఖిరాల శ్రీను పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం భీమా, ఫ్రెండ్స్ యూత్ ప్రధాన కార్యదర్శి బత్తుల నరేష్, ఉపాధ్యక్షుడు వేణు, సభ్యులు నవీన్, మనోజ్, నరేష్ పాల్గొన్నారు.

పరీక్షల సమయంలో ఒత్తిడికి లోను కావొద్దు

హాలియా : విద్యార్థులు పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి లోను కావొద్దని చల్మారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ప్రకాష్ అన్నారు. సోమవారం అనుముల మండలంలోని చల్మారెడ్డిగూడెం జెడ్పీహెచ్ఎస్ పాఠశాల్లో తొమ్మిదో తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ ర్యక్రమంలో ఉపాధ్యాయులు షర్ఫోద్దీన్, లిల్లీ తెరిసా, నిర్మల, రేణుక, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, శ్యామల, చంద్రకళ, విద్యార్థులు పాల్గొన్నారు.


చింతపల్లి : వీడ్కోలు సమావేశంలో ఉపాధ్యాయులతో విద్యార్థులు

ఉత్తమ ఫలితాలు సాధించాలి

పెద్దవూర : పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా ఏఎంసీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డిలు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించిన పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ు. అనంతరం పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న దాతలను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తరి రాములు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాదగిరిగౌడ్, పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు వీరారెడ్డి, దుర్గాప్రసాద్, యూటీఎఫ్ అధ్యక్షుడు కృష్ణనాయక్, ఉపాధ్యాయులు శంకర్, కృష్ణయ్య, పాల్గొన్నారు.

చింతపల్లి : మండల పరిధిలోని కుర్మపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో సోమవారం పదోతరగతి విద్యార్థులు తొమ్మిదో తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు పద్మాచారి, ఉపాధ్యాయులు పావని, విజిత, వెంకటయ్య, పాల్గొన్నారు.

విద్య ద్వారానే ఉన్నత శిఖరాలకు

నాగార్జునసాగర్ : విద్యద్వారనే ప్రతి ఒక్కరు ఉన్నత శిఖరాలకు చేరుకోగలుగుతారని రిటైర్డ్ హెడ్‌మాస్టర్లు సాంబశివరావు, రాములు తెలిపారు. నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని పైలాన్‌కాలనీలోని ప్రభుత్వ ఆదర్శ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శేషు అధ్యక్షతన పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అందర్ని ఆకట్టుకుంటా ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజబాబు, అంజయ్య, శ్రీనివాసరెడ్డి, నరేష్, భవ్య పాల్గొన్నారు.

హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లుగా పలువురి ఎంపిక


సమీనా, మిర్యాలగూడ


మాళిక, మిర్యాలగూడ


కవిత, త్రిపురారం


దేవదాసు, మిర్యాలగూడ


జయరాం త్రిపురారం


హరీష్, త్రిపురారం


శ్రావణి, మిర్యాలగూడ

మిర్యాలగూడ టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన హాస్టల్ వెల్ఫేర్ అధికారి(డబ్ల్యుహెచ్‌ఓ) పరీక్షా ఫలితాల్లో పట్టణంలోని మేరెడ్డి రామచంద్రారెడ్డి స్మారక గ్రంథాలయంలో చదువుకున్న ఏడుగురు అభ్యర్థులు ఉద్యోగం పొందారు. ఏడు కోట్లతండాకు చెందిన ధీరావత్ దేవదాసు అలియాస్ దాసు, పట్టణంలోని వాసవీనగర్‌కు చెందిన మజ్జిగపు మాళిక ప్రస్తుతం పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్నారు. అదే విధంగా పట్టణంలోని కృష్ణాకాలనీకి చెందిన కొప్పోలు శ్రావణి, కొత్తగూడెం గ్రామానికి చెందిన నాగ సైదులు, త్రిపురారం మండలం సత్యంపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని నడిమితండాకు చెందిన మేగావత్ కవిత, పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన ఎస్‌కె సమీనాలతో పాటు రమావత్ జయరాంలు ప్రతిభ కనబర్చారు. ప్రతిభను కనబరిచిన నిరుద్యోగ యువతీ, యువకులకు గ్రంథాలయ అధికారిని తారకేశ్వరీ, సహాయ అధికారి సుధాకర్‌లు ప్రత్యేకంగా అభినందించారు.

పెద్దవూర: మండలంలోని నాయినివానికుంట గ్రామానికి చెందిన కొట్టె నర్సింహ సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 32వ ర్యాంకు సాధించాడు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎంపిక పరీక్షలో 300 మార్కులకు గాను 207 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 32వ ర్యాంకు, యాదాద్రి ఐదో జోన్‌లో 5వ ర్యాంకు, బీసీ–డీ కెటగిరీలో మొదటి ర్యాంకు సాధించి ఔరా అనిపించారు యాదాద్రి జోన్‌లో బీసీ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్(వార్డెన్)గా ఎంపికయ్యాడు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా ఉద్యోగం రావడంతో తల్లిదండ్రులు, గ్రామస్తులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

జోన్‌హాస్టల్ వార్డెన్‌గా..

త్రిపురారం : టీజీపీఎస్సీ వెల్లడించిన హాస్టల్ వెల్ఫేర్ ఫలితాల్లో మండల కేంద్రానికి చెందిన పానుగోటీ హరీశ్ 199.16 మార్కులతో జోన్ స్థాయిలో 37వ ర్యాంక్ సాధించి హాస్టల్ వెల్ఫేర్‌లో వార్డెన్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. దీంతో బంధువులు, స్నేహితులు శుభాకాంక్షలు తెలిపారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

మిర్యాలగూడ టౌన్ : అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఆ యూనియన్ జిల్లా కార్యదర్శి బొందు పార్వతి, సీఐటీయూ జిల్లా సహాయ మల్లు గౌతమ్‌రెడ్డి, పట్టణ కార్యదర్శి తిరుపతి రామ్మూర్తి అన్నారు. సోమవారం అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో చేపట్టిన 48గంటల పాటు చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేసుందుకు పీఎం శ్రీ పథకాన్ని మొబైల్ అంగన్‌వాడీ సెంటర్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో పాలక ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో స్వరాజ్యం, రాధాబాయి, తూడి అరుణ, ప్రమీల, సైదమ్మ, రహీదబేగం, షాహిన్ తదితరులన్నారు.

75 కేంద్రాల్లో సమ్మె

మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని 211 అంగన్‌వాడీ కేంద్రాలకు గాను 75 కేంద్రాల్లో సమ్మె జరిగిందని, ఈ సమ్మె నివేదికను ఉన్నతాధికారులను పంపినట్లు మిర్యాలగూడ అర్బన్ సీడీపీఓ రేఖల మమత తెలిపారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సీఐటీయూ అనుబంధంగా ఉన్న యూనియన్ ఒక్కటే సమ్మెలోకి వెళ్లిందని, మిగిలిన ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ అనుబంధ యూనియన్లు సమ్మెలో పాల్గొనలేదన్నారు. ఈ సందర్భంగా పలు కేంద్రాలను ఆమె తనిఖీ చేసి టీహెచ్ఆర్ రూపంలో అందిస్తున్న పౌష్టికాహారాన్ని ఆమె పరిశీలించారు.


సమ్మెతో మిర్యాలగూడలో మూతపడిన అంగన్‌వాడీ కేంద్రం

ఆశావర్కర్ల డిమాండ్లు నెరవేర్చాలి


దామరచర్ల తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న ఆశావర్కర్లు

మిర్యాలగూడ : ఆశా వర్కర్లకు ప్రభుత్వం రూ.18వేల ఫిక్స్ వేతనం అందించాలని సీఐటీయూ మండల కార్యదర్శి భైరం దయానంద్, సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు మహేశ్వరిలు అన్నారు. సోమవారం దామరచర్ల తహసీల్దార్ కార్యాలయంలో వారు వినతిపత్రం అందజేసి మాట్లాడారు.ఈనెల 19న కలెక్టరేట్ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని ఆశాలు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె.సుబాని, జయమ్మ, ఇందిరా, శ్రీదేవి, గౌస్య, పద్మ, సరిత, సైదమ్మ పాల్గొన్నారు.

త్రిపురారం : ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం గుర్తించి తక్షణమే నెరవేర్చాలని ఆశా వర్కర్ల సంఘం(సీఐటీయూ) సభ్యులు కోరారు. సోమవారం నిడమనూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి అరవింద్‌కు ఆశ వర్కర్లు వారి డిమాండ్లతో కూడిని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆశా వర్కర్లకు రూ. 18 వేలు వేతనం పెంచి వెంటనే అమలు చేయాలన్నారు. ప్రమోషన్, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ ఎరువులు అమ్మితే కఠిన చర్యలు

మిర్యాలగూడ : ఫర్టిలైజర్స్ దుకాణాదారులు నకిలీ ఎరువులు, విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని విజెన్స్ సీఐ ఎస్‌కె.గౌస్ హెచ్చరించారు. సోమవారం దామరచర్ల మండల కేంద్రంలోని ఫర్టిలైజర్స్ దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫర్టిలైజర్స్ దుకాణాదారులు రికార్డులు సక్రమంగా మెయింటేన్ చేయాలని, నకిలీ పురుగుమందులు, నకిలి ఎరువులు విక్రయించి రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబల్ వెంకట్‌రెడ్డి, ఏఓ రుషేంద్రమణి, ఏఈఓ సైదులు తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారంతో గ్రంథాలయంలో అన్నదానం


అన్నదానం చేస్తున్న దాతలు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని మేరెడ్డి రామచంద్రారెడ్డి స్మారక గ్రంథాలయంలో సోమవారం లయన్స్‌క్లబ్, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్‌తో పాటు దాతల సహకారంతో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగ యువతి, యువకులకు దివ్యాంగుల క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు వేస్తున్నందున వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిలుకూరి రామకృష్ణ, కోడేల సతీష్, క్లబ్ అధ్యక్షులు లింగయ్య, కోశాధికారి బీఎం నాయుడు, ముక్కపాటి వెంకటేశ్వర్‌రావు, కోల సైదులు, రాంరెడ్డి, క్యామ వెంకటేశ్వర్లు, రాంబాబు, శ్రీశ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శంకర్‌రెడ్డి, విజయభాస్కర్‌రావు, లక్ష్మినారాయణ, రమేష్, సైదులు, పరమేశ్వర్‌లతో పాటు పలువురు సభ్యులు తదితరులున్నారు.

ట్రాన్స్‌ఫార్మర్లలో కాపర్ వైర్, ఆయిల్ చోరీ

- పెద్దఅడిశర్లపల్లి మండలంలో వరుస ఘటనలు
- నష్టపోతున్న రైతులు


రంగారెడ్డిగూడెంలో కాపర్ వైర్, ఆయిల్ చోరీకి గురైన ట్రాన్స్‌ఫార్మర్

పెద్దఅడిశర్లపల్లి : ఉమ్మడి పెద్దఅడిశర్లపల్లి మండలంలో వరుస ట్రాన్స్‌ఫార్మర్లు చోరీకి గురువుతున్నాయి. దీంతో రైతులను హడలెత్తిస్తున్నాయి. వ్యవసాయ పొలాల్లో ఉన్నటువంటి ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేస్తూ అందులో ఉన్న కాపర్‌వైరును, ఆయిల్‌ను దొంగిలిస్తున్నారు. ఆదివారం రాత్రి మండలంలోని రంగారెడ్డిగూడెంకు చెందిన ఎర్రెడ్ల మన్మధరెడ్డి పొలంలోని ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం లచేసి అందులో ఉన్న కాపర్‌వైరును, ఆయిల్‌ను ఎత్తుకెళ్లారు. రెండు నెలల కాలం నుంచి ఉమ్మడి మండలంలో ఎనిమిది విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు దొంగతనాలకు గురయ్యాయి. దీంతో రైతులు తమ వ్యవసాయ పొలంలో ట్రాన్స్‌ఫార్మర్ల చోరీలు జరుగుతుండటంతో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో తమ పంటను కాపాడుకోవడాని తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వరుస దొంగతనాలు జరుగుతుండటంతో రైతులు రాత్రిపూట తమ వ్యవసాయ పొలాల వద్ద కాపాలా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. రెండు నెలల నుంచి దొంగతనాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు లేవని రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దొంగతనాలు నివారించాలని రైతులు కోరుతున్నారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

చింతపల్లి : మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వర్ నగర్ గోడకొండ వేంకటేశ్వర స్వామి గుట్టపై బ్రహ్మోత్సవ సందర్భంగా రెండో రోజు సోమవారం మండపారాధన, ధ్వజారోహణం, గరుడ మర్దప్రసాదం, అగ్ని ప్రతిష్ఠ హోమం, భేరి పూజ, ఘర్షణ సుదర్శన ఇష్ట హోమం కార్యక్రమాలు వేద మంత్రోత్సరణలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గుట్టపై ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. రాత్రి శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్ మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మాజీ సర్పంచ్ గోవర్ధన్, మాజీ జెడ్పీటీసీ మాస మంజుల భాస్కర్ చంటి శేఖర్, శ్రీ వేణుగోపాల స్వామి గుడి చైర్మన్ గోపాల్, మద్దెల కృష్ణ గౌడ్, కోడి దూటి జంగయ్య, చంటిశేఖర్ ఊరే యాదయ్య, బాణాల రంగాచారి, వేద పండితులు దేరం భాస్కర్ శర్మ, మొకిరాల శ్రీకాంత్ శర్మ, శ్రీనివాసచార్యులు హరిబాబు, గణశ్యాం పాండే తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గంగదేవమ్మ పండుగ


బోనాలతో దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న మహిళలు

పెద్దవూర : యాదవుల ఆరాధ్య, కుల దైవమైన గంగమ్మతల్లి పండుగను సోమవారం మండలంలోని గర్నెకుంటలో భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. గజ్జెల లాగులు, కత్తుల కటార్లు, ఓ లింగా.. ఓ లింగా.. అంటూ యాదవ సాంప్రదాయ నృత్యాలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. యాదవులు బలిగంపతో ఊరేగింపుగా దేవాలయం వద్దకు చేరుకుని సాంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు చేశారు. మొదటగా గ్రామ యాదవుల కుల పెద్ద (పెద్దగొల్ల) అమ్మవారికి సదరబోనం సమర్పించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ చంద్రపట్నంపై గంగా భవాని అమ్మవారి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. గ్రామంలోని ప్రతి యాదవ కుటుంబం అమ్మవారికి బోనాలను వండి బోనాలతో దేవాలయం చుట్టు ప్రదిక్షణలు నిర్వహించి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. యాదవులు అంతా కలిసి అమ్మవారికి గొర్రె పొటేళ్లను బలి ఇచ్చారు. సంతానం లేని దంపతులు సాయంత్రం అమ్మవారికి సమర్పించే ఎల్లమంచెమ్మ బోనాలను సమర్పించారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్): యాదవుల ఆరాధ్యదైవం గంగమ్మ తల్లి జాతర సోమవారం మండలంలోని ఎల్లాపురం గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున మహిళలు గంపలతో గ్రామ పురవీధులలో నృత్యాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పూజారులు అమ్మవారి కల్యాణాన్ని నిర్వహించారు. అనంతరం బోనాలను సమర్పించి యాటలను బలిచ్చారు. సాయంకాలం పిల్లలు లేని మహిళలు ఎల్లమంచమ్మ బోనాలు ఎత్తుకుని అమ్మవారిని కోరికలు కోరుకున్నారు. బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా కోలాట పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ యడవెల్లి దిలీప్‌రెడ్డి, నాయకులు బుర్రి రాంరెడ్డి, రామకృష్ణనాయక్, జనార్దన్‌రెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం


వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని ఖమ్మం రోడ్డులోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం యూనికేర్ హోమియోపతి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన పేద ప్రజలు, వృద్ధులు, జర్నలిస్టులు పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ పరీక్షల్లో డాక్టర్ పానగంటి పుష్పలత 100 మంది వరకు నిర్వహించి కావాల్సిన వారికి హోమియోపతి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్‌ఆర్ఓలు అనిల్, దుర్గారావులతో పాటు సీనియర్ జర్నలిస్టు ఖాజాహామీదుద్దీన్, రమేష్, రంగా శ్రీనివాస్, మట్టయ్య, సైదులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

చింతపల్లి : గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య కోరారు. సోమవారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలతో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కంబాలపల్లి ఆనందు, రాములు, పోలే యాదయ్య, కృష్ణయ్య, వెంకటమ్మ, యాదమ్మ, ముత్తమ్మ, చంద్రయ్య పాల్గొన్నారు.

ఆరుతడి పద్ధతిలో పంటల సాగు చేపట్టాలి


రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఓ సరిత

హాలియా : నీటి లభ్యతను బట్టి రైతులు ఆరుతడి పద్ధతిలో పంటల సాగు చేట్టాలని హాలియా వ్యవసాయాధికారి సరిత అన్నారు. సోమవారం అనుముల మండలంలోని మారేపల్లి గ్రామంలో పంట పొలాలను ఆమె పరిశీలించి రైతులకు నీటి యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. రైతులు పంటల సాగులో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. నీటి వనరులకు అనుగుణంగా పంటను సాగుచేయాలన్నారు. రబీలో వరి పంటకు అగ్గితెగులు సోకం అక్కడక్కడ గమనించామని, దీని నివారణకు ట్రైసైక్లోజోల్ మందును 0.6 గ్రాము ఒక లీటర్ నీటికి, ఇసోప్రోతిలెన్ 0.1 ఎంఎల్ ఒక లీటర్‌కి కలిపి పిచికారీ చేయాలని తెలిపారు.

యాదవ మహాసభ మండల అధ్యక్షుడిగా చినసత్తయ్య


నియామకపత్రం అందజేస్తున్న నాయకులు

గుర్రంపోడు : అఖిల భారత యాదవ మహాసభ గుర్రంపోడు మండల అధ్యక్షుడిగా మండలకేంద్రానికి చెందిన జాల చినసత్తయ్య యాదవ్ ఎన్నికయ్యారు. సోమవారం మండలలోని కొప్పోలు గ్రామంలో క్రాంతి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన యాదవ మహాసభ మండల సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్, రాష్ట్ర నాయకులు లోడంగి గోవర్ధన్, సుధాకర్‌ల సమక్షంలో నిర్వహించిన ఎన్నికలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దోటి గణేష్, ఉపాధ్యక్షుడిగా బొల్లం శంకర్, కట్టెబోయిన రాంబాబు, జానపాటి శంకర్, ప్రధాన కార్యదరిశగా కంసాని చంటి, కార్యదర్శులుగా జక్కల సైదులు, జాల మల్లయ్య, సంయుక్త కార్యదర్శిగా మంటిపల్లి యాదయ్య, నడ్డి యాదయ్య, ప్రచార కార్యదర్శిగా రొండి వెంకన్న, కోశాధికారిగా గుండెబోయిన వెంకటయ్య, సోషల్ మీడియా ఇంచార్జిగా మర్ల రమేష్‌లతో సహా మరో ఏడుగురిని ఎన్నుకున్నారు.

మానవ అక్రమ రవాణాపై అవగాహన

వేములపల్లి(మాడుగులపల్లి) : మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో గ్రామ సంఘాల వీఓలకు, వీఓఏలకు సోమవారం ఏపీఎం భాషపాక చంద్రశేఖర్ మానవ అక్రమ రవాణాపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ అక్రమ రవాణ వయస్సుతో సంబంధం లేకుండా కొందరు అక్రమార్కులు మోడలింగ్, సినిమా అవకాశాలు కల్పిస్తామని, ఇతరతర మాయమాటలు చెప్పి ఇతర ప్రాంతాలకు తరలించి అవయవాలను దొంగిస్తున్నారన్నారు. వీఓఏలు బాధ్యతగా గ్రామాల్లో మానవ అక్రమ రవాణాపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉషారాణి, సుశీల, జానిబేగం, నాగయ్య, సైదులు, స్వాగత్‌రావు, ఉమామహేశ్వరి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌కు సన్మానం


మండలి చైర్మన్ గుత్తా, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌లను, సన్మానిస్తున్న బంజారా సంఘం నాయకులు

మిర్యాలగూడ : నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన కెతావత్ శంకర్‌నాయక్‌ను హైదరాబాద్ శాసన మండలిలో మిర్యాలగూడ ఆలిండియా బంజారా సేవా సంఘం నాయకులు సోమవారం కలిసి శాలువాలతో, పూలమాలతో ఘనంగా సన్మానించారు. అదే విధంగా మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని శాలువాలతో, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బంజారా సేవా సంఘం నాయకులు ధనావత్ చిట్టిబాబునాయక్, ధీరావత్ పాచునాయక్, ధనావత్ సైదానాయక్, ధనావత్ నాణిక్య నాయక్, రవినాయక్, శ్రీనునాయక్, ప్రతాప్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.